# ఆపరేషన్ కౌంటర్ స్పై



MVS PUBLICATIONS

మధుబాబు

# ఆపరేషన్ కౌంటర్ స్పై

(షాడో స్పై థ్రిల్లర్)

రచన:

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

*All rights reserved.*

*No part of this publication may be reproduced , stored in a retrieval system or transmitted in any form or by any means electronic , mechanical , photocopying , recording or otherwise , without the prior written permission of the author. Violators risk criminal prosecution , imprisonment and or severe penalties.*

# ఒకమాట

ఎప్పుడో బిందు సి.ఐ.బి.లో చేరకముందు జరిగిన కథ యిది. కాబట్టి ఇందులోని పాత్రలు , వాటి ప్రవర్తన వేరుగా కనిపించటానికి అవకాశం ఉంది.

పాఠకులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చదువుతారని ఆశిస్తు న్నా ను.

అభినందనలతో...

మధుబాబు

# ఆపరేషన్ కౌంటర్ స్పై

గ్రాండ్ ట్రంక్ రోడ్డుమీద గర్భిణీ స్త్రీలాగా నిండుగా మెల్లిగా పోతున్న దా వాను.

విజిల్ వేస్తూ ఖుషీగా స్టీరింగ్ వీల్‌ను కంట్రోల్ చేస్తున్నాడు డ్రైవరు.

అతని పక్కనే ఇద్దరు వ్యక్తులు కూర్చుని కునికిపాట్లు పడుతున్నారు.

విజిల్ ఆపి మధ్య మధ్య వారి వంక అసూయగా చూస్తున్నాడు.

వెయ్యి సూదులు ఒకేసారి గుచ్చినట్లు బాధ కలిగి రెండు చేతులతోనూ తల పట్టుకొని లేచి కూర్చున్నాడు షాడో. ఒక్క క్షణం తను ఎక్కడున్నాడో, ఏమిటో అర్థం కాక చుట్టూ చూశాడు. డిమ్ లైటులో ఏదీ సరిగా కనపడలేదు. ముందునుంచి వచ్చే , కుదుపులను బట్టి తను ఒక మోటార్ వాన్‌లో వున్నట్లు గ్రహించ గలిగాడు.

ఒంటి మీద ఒక్క డ్రాయర్ తప్పితే నూలుపోగు కూడా లేదు. తన దుస్తులేమయ్యాయో తెలియదు. తను పడుకున్న సీటుకింద చూశాడు కన్పిస్తాయేమోనని. అవి అక్కడ వుంటే గదా కన్పించటానికి ?

నెమ్మదిగా రోడ్డు పక్కకు మళ్ళించి ఆపాడు వానును డ్రైవర్. కునికిపాట్లు పడుతున్న వారిలో ఒకడ్ని తట్టి లేపాడు.

ఎర్రబడ్డ కళ్ళతో గుర్రుగా చూస్తున్న అతనికి బొటన వేలుతో వెనుకవైపు చూపించాడు. పైకి వినబడకుండా లోలోపలే గొణుక్కుంటూ, కింద వున్న ఫ్లాస్కు భుజానికి తగిలించుకొని , రివాల్వర్ తీసుకొని , వాను దిగి వెనక్కు వచ్చాడతను.

డోర్ హేండిల్ కదలటం గమనించి చటుక్కున నిద్ర బోతున్న వాడిలా నటించసాగాడు షాడో. తలుపు తెరచుకొని లోపలకు వచ్చి ఎదురు సీటుమీద కూర్చున్నాడతను. మళ్ళీ తన ప్రయాణం ప్రారంభించింది వాను.

విజిల్ వేసుకుంటూ నడపసాగాడు డ్రైవరు.

కనురెప్పల సందునుంచి తన ఎదుట కూర్చున్న వాడిని చూశాడు షాడో. ఫ్లాస్కులోనుంచి కాఫీ కప్పులోకి వంచుకుంటున్నాడు. రివాల్వరు పక్కనే పెట్టి వుంది. అలాగే పడుకొని రివాల్వర్‌కూ తనకూ వున్న మధ్య దూరాన్ని అంచనా వెయ్యసాగాడు. గార్డు గమనించే లోపల ఆ రివాల్వర్‌ను చేజిక్కించుకోగలిగితే...

షాడో ఆలోచనలను పసికట్టినట్లు నవ్వాడు ఆ వ్యక్తి. ఎడమ చేతిలోకి కప్పు మార్చుకొని, రివాల్వరందుకొని తొడల మీద పెట్టుకొన్నాడు.

"వెల్ మైడియర్ షాడో. నువ్వు నిద్ర నటిస్తున్నావని నాకు తెలుసు. ఇంకా ఎందుకు బాధపడతావు?"

చిన్నగా దగ్గి లేచి కూర్చున్నాడు షాడో. దుప్పటిని భుజాల చుట్టూ కప్పుకున్నాడు.

"మీరెవరు? నన్నెక్కడికి తీసుకు పోతున్నారు?"

జవాబుగా చిరునవ్వు విసిరి వూరుకున్నాడతను. షాడో బుర్ర జెట్ విమానపు వేగంతో ఆలోచించసాగింది. తనను బంధించిన దెవరో తెలియదు. ఎందుకు బంధించారో అంతకన్నా తెలియదు. హాయిగా, ఆనందంగా బిందుతో కలకత్తాలో షికార్లు కొడుతున్న వాడి మీదకు రావాల్సిన అవసరం ఎవరికుంటుంది? తను ప్రస్తుతం సీక్రెట్ మిషన్స్ మీద పని చెయ్యటం లేదే?

ఎందుకయితేనేం, తను బంధింపబడ్డాడు. తన తక్షణ కర్తవ్యం విడుదలకు ప్రయత్నించటం.

"నా పాంటు షర్టు ఏమయ్యాయి? ఇలా బట్టలు లేకుండా తిరగటం నాకు అలవాటు లేదు." అన్నాడు.

సమాధాన మివ్వలేదతను. మౌనంగా కాఫీ తాగటంలో మునిగిపోయాడు. రివాల్వరు మాత్రం షాడో పొట్టమీది నుంచి దృష్టి మరల్చటంలేదు.

"బట్టలివ్వకపోయినా ఫరవాలేదు. పాంటు జేబులో పనామా పాకెట్టు వుంది. ఒక సిగరెట్టు నాకిచ్చి పాకెట్టంతా నువ్వు తీసుకో"

"ఈ వేషాలు మా దగ్గిర కుదరవ్ మిస్టర్ షాడో. నువ్వు ప్రమాదకరమైన మనిషివి. అందుకనే నీ దుస్తులు, నీ సాధనాలు అన్నీ వూడలాగాం. రిస్టు వాచీలో వున్న మినీ టైంబాంబు, పనామా పాకెట్టులోని రెండు గాస్ సిగరెట్లు, వుంగరంలోని పాయిజన్ క్యూబ్, బూట్ సోల్‌లో వున్న బ్లేడు అన్నీ బయటపడ్డాయి. మాకు కనిపించనివి ఇంకెన్ని వున్నాయో?"

"ఇంకేం వున్నాయి? అన్నీ లాక్కున్నారుగా. బట్టలు ఎక్కడున్నాయో చూపించు. నేనే తీసుకుంటాను"

"నథింగ్ డూయింగ్"

గట్టిగా నిట్టూర్చి వెనక్కు జారగిలపడ్డాడు షాడో. వీళ్ళెవరో గుండెలు తీసిన బంట్లలా వున్నారు. తన గుట్టుమట్లన్నీ పసికట్టారు.

మళ్ళీ లేచి కూర్చున్నాడు. షాడో లేవగానే రివాల్వరు స్టడీగా పట్టుకున్నాడతను.

"వళ్ళంతా నెప్పులుగా వుంది. కొంచెం లేచి నిలబడి అటూ ఇటూ తిరగొచ్చా?"

ఒక్క క్షణం షాడో వంక అనుమానంగా చూశాడతను.

"ఆల్‌రైట్ మిస్టర్ షాడో. కాని తప్పించుకోవటానికి ఏమాత్రం ప్రయత్నం చేసినా కాల్చివేస్తాను"

"అటువంటి బుద్ధి తక్కువపని ఎలా చేస్తాను ?" అంటూ పచార్లు చేయసాగాడు షాడో. వాను కుదుపులకు స్టడీగా నడవటం కష్టమయి, అటూ ఇటూ తూలుతున్నాడు.

"నీకెంత కావాలి ?"

ఎదురుచూడని ప్రశ్న , అర్థం కాక తెల్లబోయి చూశాడతను.

"ఏమిటీ ?"

"నన్ను వదిలి పెట్టటానికి నీకెంత కావాలి ? పదివేలిస్తాను. చాలా ?"

జవాబు రాలేదు. షాడో పచార్లు మానలేదు. అటూ ఇటూ తిరుగుతునే మాట్లాడసాగాడు. పదివేలతో ఎంత హాయిగా బ్రతకవచ్చో చెప్పాడు. కావాలంటే ఇంకో వెయ్యి ఇస్తానన్నాడు. ఇటువంటి అవకాశం, చేజారితే మళ్ళీ రావటం కష్టమని బోధించాడు.

ఎదురుగా వచ్చిన ఆవును చూసి విజిల్ ఆపి తిట్టుకుంటూ సడన్ బ్రేక్ వేశాడు డ్రైవరు. ఆ వూపుకు ముందుకు పడి దొర్లసాగాడు షాడో. ఆ బాధను చూసి గట్టిగా నవ్వసాగాడు ఆవ్యక్తి. పాపం ఆ నవ్వు పూర్తికాలేదు. అతని కాళ్ల దగ్గిరకు

దొర్లుకుంటూ పోయి స్ప్రింగులా ఎగిరి నిలబడ్డాడు షాడో. భుజం చుట్టూ వున్న బ్లాంకెట్టును వలలా అతని మీదకు విసిరాడు. అదే సమయంలో కుడికాలితో 'సవాటే' పద్ధతిలో అతని చేతిలోని రివాల్వరును ఎగరకొట్టాడు.

బ్లాంకెట్ ముసుగులోంచి వెంటనే బయట పడలేక , అరవటానికి ప్రయత్నించాడతను. మరుక్షణం పిడుగు లాంటి దెబ్బ అతన్ని మైకంలో పడవేసింది.

ఆవు తప్పుకోగానే వాను కదిలింది. డ్రైవర్ విజిల్ మొదలెట్టాడు.

* * * * *

"ఒక ఫోర్డు వాను ఇటువైపు వెళ్ళిందా?" మత్తెక్కించే నవ్వు ఒకటి విసిరి అడిగింది బిందు. కాకాహోటల్ బాయ్ గబగబా ఒక చిన్న స్టూలు తెచ్చి బయటవేశాడు. ఓనర్ చకచకా ఒక టీ తయారుచేసి బిందు చేతిలో పెట్టాడు గ్లాసును. టీ అనబడే ఆ వేడినీటిని తాగుతూ మళ్ళీ అదే ప్రశ్న వేసింది బిందు.

"వెళ్ళిందండీ. ఇవ్వాళ అటువంటి వాను ఒక్కటే వెళ్ళింది. కాని వెళ్ళి చాలా సేపయిందే!"

"ఎంత సేపయింది ?" ఆతృతతో అడిగింది.

"ఇప్పుడెక్కడ ? మధ్యాహ్నం ఒంటిగంటకు వెళ్ళింది. వాళ్ళు నా కొట్టుముందే ఆపి పరోటాలు తిని , టీ తాగి మరీ పోయారు."

బాగ్‌లోనుంచి ఓ రూపాయినోటు అతని మీదకు విసిరి పరుగెత్తి జాగ్వర్‌ని స్టార్ట్ చేసింది బిందు. నోరు తెరచి చూస్తున్నాడా కొట్టులోని వ్యక్తి. గేరుమార్చి యాక్సిలేటర్ బలంగా తొక్కింది. స్పీడో మీటరులో తొంభైమైళ్ళ వద్ద తిరుగుతోంది ముల్లు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=783**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**